

## కాళ్లకల్ లో ఘనంగా రాములోరి కళ్యాణం

**మనోహరాబాద్ , ఏప్రిల్ 6 (ప్రజా స్వరం ) :**

మనోహరాబాద్ మండలం కాళ్లకల్ లో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణలు, బాజా బజంత్రీలతో రామచంద్రస్వామి కళ్యాణం జరిగింది. గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద నుంచి స్వామి అమ్మవార్ల ప్రతిమలను తలంబ్రాలను ఊరేగింపుగా శ్రీశ్రీశ్రీ వన దుర్గ కాలకంటి బంగారమ్మ ఆలయం వద్ద కు తీసుకు వచ్చి స్వామి వారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. లద్ధిపేర్ల శ్రీనివాస్ గౌడ్, ఈరక్క గోపాల్ ముదిరాజ్ ల దంపతుల ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. వేద పండితులు వేణుగోపాల్ చేతుల మీదుగా కళ్యాణ కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పురం మహేష్, నత్తి మల్లేష్, కమ్మరి నరేందర్, జగ్గా ప్రభాకర్ గౌడ్, లద్ధిపేర్ల ప్రభాకర్ గౌడ్, బొళ్ల బోయిన ఎల్లేష్, పెద్దింటి చెంద్రయ్య, వరగంటి మురళి, ఎర్రోళ్ల కృష్ణ, ఇస్త్రారి లక్ష్మన్ , దండు పోచయ్య, మద్దూరి, శ్రీశైలం గౌడ్ , నేతికుంట విద్య సాగర్ , కొత్తూరి మల్లేష్, బొల్ల బోయిన రాజు యాదవ్, కుమ్మరి నాగరాజ్, లద్ధిపేర్ల శేఖర్ గౌడ్లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# కల్యాణం.. కమనీయం

- కళ్యాణానికి హాజరైన ప్రముఖులు
- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



**మెదక్, ఏప్రిల్ 06 (ప్రజా స్వరం) :**

శ్రీరామనవమిని పురస్కరించుకుని మెదక్ కోదండ రామాలయంలో రాములోరి నామస్మరణతో మారు మ్రోగింది. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య రాములోరి కళ్యాణం కన్నుల పండుగగా సాగింది. ఆలయ ప్రధాన అర్చకుడు భాష్యం మధుసూదనాచారి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రాల నడుమ కళ్యాణ విశిష్టతను వివరిస్తూ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ దంపతులు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించి కళ్యాణ వేడుకలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి దంపతులు పట్టు వస్త్ర సమర్పించి కల్యాణంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి శ్రీరామ నవమి వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రాహ్మణులు కృష్ణమూర్తి శర్మ, మాజీ పురపాలక అధ్యక్షుడు చంద్రపాల్, మాజీ ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఆలయ అధ్యక్షుడు బండ నరేందర్, బాధ్యులు నందిని శ్రీను చకలాం శ్రీను దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.









## కల్యాణోత్సవంలో కలెక్టర్ దంపతులు



**మెదక్, ఏప్రిల్ 06 (ప్రజా స్వరం) :**

అంగరంగ వైభవంగా మెదక్ జిల్లా కేంద్రం శ్రీ కోదండ రామాలయం లో సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ సంతోషధరాయకం అన్నారు. దేవదేవుడి కల్యాణ వైభోగాన్ని కనులారా వీక్షించిన భక్త జనం పులకించారని పేర్కొన్నారు. కోదండ రాముని ఆశీస్సులతో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ కోదండ రాముని కోరుకున్నట్లు కలెక్టర్ వివరించారు.



## ఘనంగా సీతారాముల కల్యాణం



**తూప్రాన్, ఏప్రిల్ 06, ప్రజాస్వరం :**

మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని పురాతన రామాలయంలో ఆదివారం సీతారామ చంద్రుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయం సీతారామ లక్ష్మణ సమేత విగ్రహాలను తూప్రాన్ లోని శివాలయం నుండి రామాలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు అనంతరం కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి భక్తులు తూప్రాన్ తో పాటు పక్క గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలీ వచ్చారు. కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాపరెడ్డి ,తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి,నాయకులు నారాయణ గుప్తా, శ్రీశైలం గౌడ్, మెట్టు బాలకృష్ణారెడ్డి, కమ్మరి శ్రీధర్, మామిండ్ల అనిల్, పురం రవి, మన్నే శ్రీనివాస్, విశ్వరాజ్, చక్రవర్తి, రవి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



## మనోహరాబాద్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా పురం మహేష్

### మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రామాచారి



**మనోహరబాద్, ఏప్రిల్ 6 ( ప్రజా స్వరం) :**

మనోహరాబాద్ మండలం నూతన ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షుడిగా జోన్నోజి రామచారి (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు పురం మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆదివారం మనోహరాబాద్ మండలంలోని కాళ్ళకల్ లో మండల విలేకరులు కలిసి నూతన కమిటీని ఎన్నుకున్నట్లు అయన తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా రాగిశెట్టి శ్రీనివాస్ (నవ తెలంగాణ), ఉపాధ్యక్షులుగా భరత్ గౌడ్( వెలుగు), రమేష్ (ప్రజా జ్యోతి) సలహాదారులుగా వెంకటేష్ యాదవ్( వార్త), వీరబోయిన మహేష్( తెలంగాణ కేసరి),శివకృష్ణ గౌడ్ (నగర నిజం), ఆర్గనైజర్ గా సిహెచ్ నరేష్ (ఆంధ్రజ్యోతి), కార్యదర్శులుగా శ్రీకాంత్ (నమస్తే తెలంగాణ) చందు గౌడ్, (సిద్దిపేట్ టైమ్స్), కోశాధికారిగా వీరబోయిన శివకృష్ణ( ప్రజాపక్షం), నరాల శ్రీకాంత్( దిశ), సంయుక్త కార్యదర్శిగా శ్రావణ్ (టీజీఎన్ ఛానల్) , ఈసీ సభ్యులుగా ప్రవీణ్ (ఈనాడు) నరసింహ (మన తెలంగాణ, వీరబోయిన గోవర్ధన్ (జనం న్యూస్) తదితరులను ఎన్నుకున్నారు.ప్రజా సమస్యలపై అరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్న పత్రిక, మీడియా మిత్రులకు అభినందనలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.నూతన్ అధ్యక్షులు రామాచారికి గౌరవ అధ్యక్షులు పురం మహేష్ శాలువ కప్పి అభినందనలు తెలిపారు.

## అప్పాయిపల్లిలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**దౌల్తాబాద్, ఏప్రిల్06 (ప్రజాస్వరం) :**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దౌల్తాబాద్ మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది . బీజేపీ గ్రామ అధ్యక్షుడు కేశబోయిన ఆంజనేయులు బీజేపీ నాయకులు ఓ బి సి మోర్చా అప్పాయిపల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ కేశబోయిన ప్రభాకర్,గణేష్ పరమేశ్వర్, ప్రశాంత్, నర్సింలు పాల్గొన్నారు.







## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

**మెదక్, ఏప్రిల్ 06 (ప్రజా స్వరం) :**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకుని ఆదివారం మెదక్ జిల్లా బీజేపీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ పతాకాన్ని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దస్ మల్లేష్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6 వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని బిజెపి అంటే భావితరాలకు కుల మతాలకు అతీతంగా పని చేసే ఏకైక పార్టీ అన్నారు. ఈ దేశ సంరక్షణ కోసం ఈ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే విధంగా ప్రతి భారతీయుడు గుండెల్లో చిరస్థాయిగా నిలుచుండే పార్టీ అన్నారు. 45 సంవత్సరాల పాటు బిజెపిని పార్టీ జెండా ను భుజాన మోసిన ప్రతి కార్యకర్తకు అభినందనలు తెలియజేశారు. యావత్ ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ లో డబుల్ ఇంజన్ సర్కార్ రావడానికి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త నడుం బిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తీగుళ్ల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కల దేవి మధుసూదన్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్, ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

